RNI NO : TELTEL/2023/88524

మెదక్ టుడే
దిన పత్రిక

కొన్నింటిని ఓర్చుకో
కొందరిని చూసి నేర్చుకో
ఎంత మనవాళ్లు అనుకున్నా
ఎవరు ఏ క్షణం ఎలా
మారిపోతారో
ఎవరికీ తెలియదు..!

ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 231
గురువారం, ఆగస్టు 06, 2026 , పేజీలు - 4 వెల : 2/-

## రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు

# ఏసీబీ కోర్టు పర్మిషన్..



**హైదరాబాద్, ఆగస్టు 5:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు సర్వం సిద్ధమైంది. రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన నేపథ్యంలో హైదరాబాద్ ప్రత్యేక ఏసీబీకోర్టు ఆయనకు దేశ పర్యటనకు కావలసిన అనుమతినిచ్చింది. అధికారిక పర్యటన నిమిత్తం విదేశాలకు వెళ్లేందుకు పాస్ పోర్ట్ ను తిరిగి ఇవ్వాలని, ప్రయాణానికి అనుమతించాలని కోరుతూ సీఎం రేవంత్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ పైన విచారణ జరిపిన కోర్టు, పలు షరతులతో కూడిన అనుమతిని మంజూరు చేస్తుంది.ఆగస్ట్ 17 నుండి సెప్టెంబర్ 10వరకు విదేశాలకు సీఎం రేవంత్ఏసిబి ప్రత్యేక కోర్టు జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆగస్ట్ 17 నుండి సెప్టెంబర్ 10వరకు విదేశాలలో పర్యటించనున్నారు. యునైటెడ్ కింగ్ డమ్, అమెరికా, జర్మనీ, చైనా దేశాలలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించనున్నారు. వివిధ రంగాలలో పెట్టుబడుల సమీకరణకు, తెలంగాణా అభివృద్ధి, అధికారిక చర్చల కోసం ఈ పర్యటన రూపుదిద్దుకుంది.రేవంత్ పర్యటనకు ఏసీబీ కోర్టు ఈ మేరకు ఏసీబీ కోర్టు కొన్ని కీలక షరతులు విధిం చింది. సీఎం రేవంత్ విదేశీ పర్యటనకు లక్ష రూపాయల వ్యక్తిగత పూచీకత్తుతో పాటు ఒకరి హామీని కోర్టుకు సమర్పించాలి. అంతేకాదు సీఎం రేవంత్ విదేశీ పర్యటన ప్రణాళికను కోర్టుకు ముందే అందించాలి. అక్కడ పర్యటించే ప్రద శాలు, ఆయా దేశాలలో బస చేసే పూర్తి వివ రాలను కోర్టులో ముందుగానే ఇవ్వాలని పేర్కొంది.సెప్టెంబర్ 18, 2026లోగా తిరిగి కోర్టుకు రేవంత్ రెడ్డి పాస్ పోర్ట్అంతేకాదు పొందాల్సి ఉంటుంది.

## ప్రధాని పోస్ట్ తొలగింపుపై మెటా అధికారి క్షమాపణ..

### సాంకేతిక పొరపాటేనన్న జోయెల్ కప్లాన్..




**ఢిల్లీ, ఆగస్టు 5 :**ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫేస్‌బుక్ వీడియో తాత్కాలికంగా కనిపించకుండా పోవడంపై మెటా చీఫ్ గ్లోబల్ అఫైర్స్ అధికారి జోయెల్ కప్లాన్ వివరణ ఇచ్చారు. ఈ ఘటన ఉద్దేశపూర్వకంగా జరగలేదని, సాంకేతిక లోపం కారణంగానే ఆ వీడియో తాత్కాలికంగా కనిపించలేదని వివరించారు. ఈ మేరకు భారత ప్రభుత్వానికి క్షమాపణలు చెప్పారు.బుధవారం న్యూఢిల్లీలో ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక శాఖ కార్యదర్శి ఎస్. కృష్ణన్‌తో జోయెల్ కప్లాన్ నేతృత్వంలోని మెటా ప్రతినిధి బృందం సమావేశమైంది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ పోస్టు తొలగింపు, పిల్లలపై లైంగిక దుర్వినియోగానికి సంబంధించిన కంటెంట్ నియంత్రణ, కృత్రిమ మేధస్సుతో రూపొందించిన తప్పుడు సమాచారాన్ని అరికట్టే చర్యలు వంటి అంశాలపై చర్చ జరిగింది.ఏఐ ఆధారిత ఆటోమేటెడ్ కంటెంట్ ఫిల్టర్లు పనిచేసే సమయంలో జరిగిన పొరపాటు వల్ల ప్రధాని మోదీ వీడియో కొద్దిసేపు కనబడలేదని మెటా వివరణ ఇచ్చింది. అనంతరం తప్పును గుర్తించి పోస్టును పునరుద్ధరించామని పేర్కొంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకుంటామని, ప్రముఖుల ఖాతాలకు అదనపు భద్రతా తనిఖీలు అమలు చేస్తున్నామని కంపెనీ తెలిపింది మెటా ఇచ్చిన వివరణ సరిపోదని, ప్రజా ప్రతినిధుల పోస్టులు తొలగించే ముందు మరింత కట్టుదిట్టమైన పర్యవేక్షణ అవసరమని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. భారత చట్టాలకు అనుగుణంగా కంటెంట్ నియంత్రణ వ్యవస్థను బలోపేతం చేయాలని మెటాకు సూచించింది.

## కేంద్రమంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ..

# కీలక అంశాలపై చర్చ



**ఢిల్లీ, ఆగస్టు 5 :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈరోజు (బుధవారం) ఢిల్లీలో పర్యటిస్తున్నారు. ఇవాళ పలువురు కేంద్రమంత్రులను సీఎం కలవనున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి షెడ్యూల్ బిజీబిజీగా ఉంది. కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్‌తో.. సీఎం రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు.ఈ సమావేశంలో తెలంగాణ అభివృద్ధి గురించి పలు అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో ప్రాజెక్టులు, రహదారులకు శాఖాపరమైన అనుమతులపై కేంద్రమంత్రికి వినతిపత్రం ఇచ్చారు. పాలమూరు-రంగారెడ్డి, సీతమ్మ సాగర్, ఎస్ఆర్ఎస్పీ ఆర్ డిండి, గౌరవెల్లి ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు ఇవ్వాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ఈ భేటీలో తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీలు పాల్గొన్నారు.కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ..కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ఇవాళ భేటీ అయ్యారు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు ఎత్తు పెంపునకు మహారాష్ట్రతో చర్చలకు జోక్యం చేసుకోవాలని సీఆర్ పాటిల్‌ని కోరారు. 148 మీటర్ల ఎత్తు నిర్మాణానికి గతంలోనే ఆ రాష్ట్రం అంగీకరించిన విషయాన్ని సీఎం వివరించారు. 150 మీటర్ల ఎత్తుతో నిర్మాణానికి మహారాష్ట్రను ఒప్పించాలని విజ్ఞప్తి చేశారు.

## నీటి విషయంలో అన్యాయం జరిగితే

# తెలంగాణ ఊరుకోదు

**: హరీశ్ రావు**



**హైదరాబాద్, ఆగస్టు 5:** ఆగస్టు 18న జరగనున్న గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు సమావేశం అజెండాపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ ప్రాజెక్టులకు వచ్చిన అనుమతులను సమీక్షించాలని సమావేశ అజెండాలో చేర్చారని అన్నారు ఈనెల(ఆగస్టు) 18న జరగనున్న గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు సమావేశం అజెండాపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ ప్రాజెక్టులకు వచ్చిన అనుమతులను సమీక్షించాలని సమావేశ అజెండాలో చేర్చారని ఆరోపించారు. అజెండా వచ్చి వారం రోజులు గడిచినా ఎవరూ మాట్లాడటం లేదని విమర్శించారు. ఏడు ప్రాజెక్టులకు వచ్చిన అనుమతులు రద్దు చేయాలని ఏపీ ప్రభుత్వం అడిగితే అజెండాలో ఎలా చేరుస్తారని ప్రశ్నించారు. ఏపీ కోసమే అజెండా ఉన్నట్లు కనిపిస్తోందని ఆరోపణలు గుప్పించారు.తెలంగాణ ప్రాజెక్టులను వ్యతిరేకించడం లేదని ఏపీ ముఖ్యమంత్రి చెబుతున్నారని, కానీ ఇటీవల తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకోవాలని కేంద్రానికి ఏపీ ప్రభుత్వం లేఖ రాసిందని హరీశ్ తెలిపారు. తెలంగాణ నీటి ప్రయోజనాలను ఏపీకి తాకట్టు పెడుతున్నారా అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు ఒక్క ప్రాజెక్టుకు కూడా అనుమతులు తీసుకురాలేదని హరీశ్ రావు విమర్శలు గుప్పించారు.తెలంగాణకు తాగు, సాగునీరు దూరం చేసే కుట్ర జరుగుతోందని హరీశ్ ఆరోపించారు. రాష్ట్రానికి ద్రోహం జరుగుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ ఎందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు. గురు దక్షిణ చెల్లించడం కోసం రేవంత్ మౌనంగా ఉన్నారా అని ప్రశ్నించారు.

## హైడ్రా కమిషనర్ సంతకం ఫోర్జరీ చేసి నకిలీ ఎన్‌వోసీలు..

# 8 ప్రైవేటు కాలేజీలపై ఫిర్యాదు



**హైదరాబాద్, ఆగస్టు 5:** హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సంతకాన్ని ఫోర్జరీ చేసి నకిలీ ఎన్‌వోసీలతో ఇంటర్మీడియట్ అఫిలియేషన్ పొందేందుకు ఎనిమిది ప్రైవేటు జూనియర్ కాలేజీలు ప్రయత్నించాయి. పత్రాల పరిశీలనలో అవి నకిలీవని హైడ్రా, ఇంటర్ బోర్డు అధికారులు గుర్తించారు. దీంతో సంబంధిత కాలేజీల గుర్తింపును రద్దు చేయాలని కోరుతూ హైడ్రా అధికారులు హైదరాబాద్ లేక్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంపై పోలీసులు ఫోర్జరీ, మోసం తదితర కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తు న్నారు .గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఆక్రమణలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతున్న సంగతి తెలిసిందే. అక్రమకట్టడాలకు సరైన నిబంధనలు పాటించిన నిర్మాణాలకు హైడ్రా నోటీసులు పంపు తోంది. దీంతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ సంతకాన్ని ఫోర్జరీ చేసి ఫేక్ ఎన్‌వోసీ పత్రాలను తయారు చేసిన ఘటన ప్రస్తుతం కలకలం రేపుతోంది. ఈ నకిలీ పత్రాలను ఆధారంగా చేసుకుని ఎనిమిది ప్రైవేటు జూనియర్ కాలేజీలు ఇంటర్మీడియట్ బోర్డు నుంచి అఫిలియేషన్ పొందేందుకు ప్రయత్నించినట్లు విచారణలో తేలింది.సాధారణంగా విద్యాసంస్థలకు గుర్తింపు, అఫిలియేషన్ ప్రక్రియలో భాగంగా అగ్నిమాపక భద్రతా నిబంధనలకు సంబంధించిన అనుమతులు, అవసరమైన ధ్రువపత్రాలు సమర్పించాల్సి ఉంటుంది. అయితే ఈ కేసులో హైడ్రా నుంచి ఎలాంటి అనుమతులు పొందకుండా.. కమిషనర్ రంగనాథ్ సంతకాన్ని ఫోర్జరీ చేసి నకిలీ ఎన్‌వోసీ సర్టిఫికెట్లను రూపొందించినట్లు అధికారులు గుర్తించారు. ఈ నకిలీ ధ్రువపత్రాలను సంబంధిత కాలేజీల యాజమాన్యాలు ఇంటర్మీడియట్ విద్యామండలికి అఫిలియేషన్ కోసం సమర్పించాయి. ధ్రువపత్రాల పరిశీలన సందర్భంగా పత్రాల్లో అనుమానాస్పద అంశాలు కనిపించడంతో ఇంటర్ బోర్డు అధికారులు హైడ్రాను సంప్రదించారు. అనంతరం హైడ్రా అధికారులు రికార్డులను పరిశీలించగా ఆ ఎన్‌వోసీలు తమ కార్యాలయం జారీ చేసినవి కావని, నిర్ధారించారు.

## డీలిమిటేషన్ బిల్లుకు సహకారం కోరిన కేంద్రం..


### ససేమిరా అన్న విపక్ష నేత రాహుల్ గాంధీ..



**ఢిల్లీ, ఆగస్టు 5 :**ఈ ఏడాది ఏప్రిల్‌లో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటుచేసిన కేంద్ర ప్రభుత్వం.. మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన బిల్లును పార్లమెంట్ ముందుకు తీసుకొచ్చింది. కానీ, ఈ బిల్లు మూడింట రెండొంతుల మెజార్టీ సాధించడంలో విఫలమై వీగిపోయింది. కానీ, టీఎంసీ, శివసేన (యూబీటీ)ల నుంచి చేరికలతో ఈసారి బిల్లును గట్టెక్కించడానికి అవసరమైన మెజార్టీకి చేరువైంది. కానీ, వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన మూడో వారంలోకి ప్రవేశించినా.. ప్రతిపక్షాల ఆందోళనలతో సభ సజావుగా సాగడం లేదు.పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు మూడు వారంలోకి ప్రవేశించినా ప్రతిష్టంభన కొనసాగుతోంది. విపక్షాలు పట్టువీడకపోవడంతో వరుసగా మూడో వారం కూడా సమావేశాలు సజావుగా సాగడం లేదు. ఈ నేపథ్యంలో గందరగోళానికి తెరదించి, బయటపడే మార్గం కనుగొనేందుకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు బుధవారం ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని సంప్రదించారని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

## తీవ్ర దాడులను ఎదుర్కొంటారా..?

# ఇరాన్‌కు డొనాల్డ్ ట్రంప్ వార్నింగ్



**అమెరికా :** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌కు మరోసారి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. హర్మూజ్ జలసంధి ని సాధ్యమైనంత త్వరగా తెరవాలని, లేదంటే తీవ్రమైన దాడులు ఎదుర్కో వాల్సి ఉంటుందని వార్నింగ్ ఇచ్చారు. ఇరాన్‌తో తమ చర్చలు సానుకూలంగా సాగుతున్నా వాటిని ఆ దేశం బహిరంగంగా ఖండించడం ఆశ్చర్య కరంగా ఉందన్నారు. ఈసారి చర్చల నుంచి వెనక్కి తగ్గితే పరిణామాలు అత్యంత తీవ్రంగా ఉంటాయని టెహ్రాన్ హెచ్చరించారు.రెండో ప్రపంచ యుద్ధం తర్వాత అతిపెద్ద దాడికి అమెరికా సిద్ధమవుతున్న సమయంలో ఇరాన్ తమను సంప్రదించి చర్చలకు రావాలని కోరిందని ట్రంప్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇరాన్ విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోవాలనే దానిపై మరో 48 గంటల్లో స్పష్టత వస్తుందని తెలిపారు. టెహ్రాన్ అణ్వాయుధాలు కలిగి ఉండేందుకు అమెరికా ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోదని అధ్యక్షుడు పునరుద్ఘాటించారు. హర్మూజ్ జలసంధిలో నౌకల స్వేచ్ఛాయుత రాకపోకలకు సంబంధించి ఇరాన్, ఒమన్‌తో కలిసి తాము చర్చలు జరుపుతున్నామని అగ్రరాజ్యం వెల్లడించింది.దీనిపై ఒకట్రెండు రోజుల్లో ఒప్పందం కుదిరే అవకాశం ఉందని అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ తెలిపారు. అయితే ఈ ప్రకటనను ఇరాన్ ఖండించింది. ఒమన్‌తో తాము జరుపుతున్న చర్చల్లో అమెరికా భాగస్వామ్యం ఏమాత్రం లేదని తెలిపింది. తమ సార్వభౌమాధికారాన్ని, భద్రతా ప్రయోజనాలను కాపాడే కొత్త సముద్ర రవాణా విధానాన్ని ఏర్పాటు చేయడంపైనే పేర్కొంది.

# సీఎం చంద్రబాబును కలిసిన బొండా ఉమామహేశ్వరరావు!



**అమరావతి:** టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు సీఎం చంద్రబాబును కలిశారు. బుధవారం చంద్రబాబుతో భేటీ అయిన బొండా ఉమా.. విజయవాడ కార్పొరేషన్ ఎన్నికలపై చర్చించినట్లు తెలిసింది. త్వరగా ఎన్నికలు నిర్వహించాలని కోరినట్లు సమాచారం. మరోవైపు అంబటి రాంబాబుతో కలిసి బొండా ఉమా.. ముద్రగడ సంస్మరణ కార్యక్రమంలో పాల్గొనడం వివాదానికి దారితీసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా చంద్రబాబుతో బొండా ఉమా భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిశారు. బుధవారం అధినేతను కలిసిన బొండా ఉమా.. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల గురించి చర్చించినట్లు తెలిసింది. విజయవాడ కార్పొరేషన్ ఎన్నికలను త్వరగా నిర్వహించాలని కోరినట్లు సమాచారం. అయితేబొండా ఉమామహేశ్వరరావు అంశం ఇటీవల ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్ అయిన సంగతి తెలిసిందే. మాజీ మంత్రి, కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం సంస్మరణ కార్యక్రమానికి హాజరైన బొండా ఉమా.. వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుతో కలిసి వేదిక పంచుకోవటం సోషల్ మీడియాలో చర్చకు కారణమైంది.వైసీపీ నేతలతో బొండా ఉమామహేశ్వరావు వేదికను పంచుకోవడంపై టీడీపీ అధిష్టానం కూడా సీరియస్ అయ్యింది. బొండా ఉమామహేశ్వరరావు నుంచి వివరణ తీసుకోవాలని చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఇందుకోసం ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రి నిమ్మల రామానాయుడు, కిలారు రాజేష్‌లతో త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేశారు. ఈత్రిసభ్య కమిటీ ముందు హాజరైన బొండా ఉమామహేశ్వరరావు.. తన వివరణ తెలియజేశారు. సమన్వయ లోపం కారణంగా ఈ సమస్య తలెత్తిందని.. కొన్ని దుష్ట శక్తులు ఈ విషయాన్ని వక్రీకరించి సోషల్ మీడియాలో ప్రచారం చేశాయని క్లారిటీ ఇచ్చారు. ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకుంటానని వివరణ తెలియజేశారు. ఈ నేపథ్యంలో బొండా ఉమా వివరణతో సంతృప్తి చెందిన టీడీపీ అధిష్టానం.. ఈ వివాదానికి అక్కడితో ఫుల్ స్టాప్ పెడుతున్నట్లు తెలిపింది.
కస్టమర్లకు అలర్ట్.. ఆర్బీఐ వడ్డీ రేట్లు తగ్గించకున్నా ఇలా హోం లోన్‌పై రూ. 15 లక్షల వరకు ఆదా.. సింపుల్ ట్రిక్స్!
పీహెచ్‌సీలు సహా ప్రభుత్వ ఆసుపత్రుల్లో 60 రకాల మెడికల్ టెస్టులు ఫ్రీ.. ఈ సేవల గురించి మీకు తెలుసా?
హమ్మయ్యా ఎట్టకేలకు స్వల్పంగా తగ్గిన బంగారం ధర.. ఆగస్ట్ 5 గోల్డ్, సిల్వర్ రేట్లు ఇవే36 ఏళ్ల క్రితమే చావు అంచుల్లోకి...ప్రదీప్ రావత్ జీవితంలో మరిచిపోలేని భయానక అనుభవంమరోవైపు ఈ పరిణామాల నేపథ్యంలో త్వరలోనే సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌లను కలుస్తానని బొండా ఉమామహేశ్వరరావు ఇటీవల ప్రకటించారు. అన్నట్లుగానే బుధవారం రోజున చంద్రబాబును కలిసినట్లు సమాచారం. ఈ భేటీలో విజయవాడ కార్పొరేషన్ ఎన్నికల గురించి ప్రధానంగా చర్చించినట్లు తెలిసింది. ఈ ఎన్నికలకు త్వరగా నిర్వహించాలని బొండా ఉమా.. ముఖ్యమంత్రిని కోరినట్లు తెలిసింది.

# టీడబ్ల్యూజేఎఫ్ పటాన్‌చెరు నియోజకవర్గ మహాసభను విజయవంతం చేయాలి.

**● అధ్యక్షుడు బాదిని శ్రీను, ప్రధాన కార్యదర్శి కొత్తకొండ సత్యం పిలుపు**

పటాన్‌చెరు, ఆగస్టు 05:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించనున్న పటాన్‌చెరు నియోజకవర్గ మహాసభను జర్నలిస్టులందరూ కలిసికట్టుగా విజయవంతం చేయాలని టీడబ్ల్యూజేఎఫ్ పటాన్‌చెరు నియోజకవర్గ అధ్యక్షుడు బాదిని శ్రీను, ప్రధాన కార్యదర్శి కొత్తకొండ సత్యం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో మాట్లాడుతూ, పటాన్‌చెరులోని ఐబీ గెస్ట్ హౌస్ (అతిథి గృహం)లో నిర్వహించనున్న ఈ మహాసభకు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న వర్కింగ్ జర్నలిస్టులు, మీడియా ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ మహాసభకు టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమం, వృత్తిపరమైన సమస్యలు, అక్రిడిటేషన్, భవిష్యత్ కార్యాచరణ, సంఘ బలోపేతం వంటి



కీలక అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించనున్నట్లు వెల్లడించారు. జర్నలిస్టుల ఐక్యతే సంఘ బలమని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మహాసభకు హాజరై విజయవంతం



చేయాలని బాదిని శ్రీను, కొత్తకొండ సత్యం విజ్ఞప్తి చేశారు.

# చేగుంట వడియారంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

**-"తల్లిపాలు - ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు పునాది"**

చేగుంట ఆగస్టు 05 మెదక్ టుడే న్యూస్
చేగుంట మండలం వడియారం గ్రామంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా వడియారం గ్రామ అంగన్వాడీ కేంద్రంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నవజాత శిశువుల ఆరోగ్యానికి తల్లిపాలు ఎంతో అవసరమని, పుట్టిన వెంటనే అరగంటలోపే తల్లిపాలు ఇవ్వాలని, 6 నెలల వరకు బిడ్డకు కేవలం తల్లిపాలే ఇవ్వాలని అంగన్వాడీ సిబ్బంది తల్లులకు అవగాహన కల్పించారు. తల్లిపాలు రోగనిరోధక శక్తిని పెంచి పిల్లలను అనేక వ్యాధుల నుండి కాపాడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు వి. రమాదేవి, ఆర్. స్రవంతి, ఎం. రాణమ్మ, ఎస్. రేణుక, ఏఎన్ఎం అనసూయ, ఆశ వర్కర్ భూదేవి, సిహెచ్ఓ అనీ సోద్దీన్ తో పాటు గర్భిణీలు, బాలింతలు, పిల్లల తల్లులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సిసి రోడ్డుపై పేరుకుపోయిన బురదను తొలగించిన పంచాయతీ సిబ్బంది

**● సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ ఆధ్వర్యంలో తక్షణ చర్యలు**

చేగుంట, ఆగస్టు 5 మెదక్ టుడే న్యూస్
చేగుంట మండల కేంద్రంలోని 14వ వార్డు గల్లీలో సిసి రోడ్డుపై బురద, మురుగు నీరు పేరుకుపోయి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఈ సమస్యపై గ్రామ పంచాయతీ పాలకవర్గం వెంటనే స్పందించింది. గ్రామ సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులు, పంచాయతీ సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించారు. జేసీబీ సహాయంతో రోడ్డుపై పేరుకుపోయిన మట్టిని పూర్తిగా తొలగించి, నిలిచిన నీటిని డ్రైనేజీ మోరీలోకి మళ్లించి రహదారిని శుభ్రం చేయించా రు. తక్షణమే సమస్య పరిష్కరించడంపై స్థానికులు సర్పంచ్ కి పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సం ద్రుగు సతీష్, సంద్రుగు శ్రీకాంత్, 14వ వార్డు మెంబర్ సుఖే ందర్, పంచాయతీ సిబ్బంది తలారి లింగం గల్లీ వాసులు పాల్గొన్నారు.




# చేగుంట కస్తూరిబాలో సైబర్ క్రైమ్ అవగాహన సదస్సు

**- "ఆన్‌లైన్ లో అప్రమత్తంగా ఉండండి" - డీఎస్పీ నరేందర్ గౌడ్**






చేగుంట ఆగస్టు 5 మెదక్ టుడే న్యూస్
డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై అవగాహన కల్పించేందుకు చేగుంటలోని కస్తూరిబా బాలికల విద్యాలయం లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తూప్రాన్ డిఎస్పీ శ్రీ జె. నరేందర్ గౌడ్ మాట్లాడుతూ సోషల్ మీడియా, ఆన్‌లైన్ లావాదేవీల్లో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓటీపీ , ఎటిఎం పిన్ నంబర్లు ఎవరితోనూ పంచుకోవద్దని, తెలియని లింకులు, యాప్‌లు డౌన్‌లోడ్ చేయవద్దని తెలిపారు. సైబర్ మోసానికి గురైతే భయపడకుండా వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్ కు ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సదస్సులో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం,స్థానిక ఎస్సై 2 భిక్య నాయక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి: ఐడీఏ బొల్లారం సీఐ సుధీర్ కుమార్

**● టీజీ మోడల్ కళాశాలలో "సురక్షా తిరంగా" సైబర్ క్రైమ్ అవగాహన సదస్సు**
**● 350 మందికి పైగా హాజరైన విద్యార్థులు**
**● మోసపోతే వెంటనే '1930'కి కాల్ చేయాలని పోలీసుల సూచన**






జిన్నారం, ఆగస్టు 05:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి
జాగృతి దివస్ పురస్కరించుకుని ఐడీఏ బొల్లారం పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో స్థానిక టీజీ మోడల్ కళాశాలలో "సురక్షా తిరంగా -- సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం" బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన సుమారు 350 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ సుధీర్ కుమార్ మాట్లాడుతూ, సమాజంలో రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాలు, వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన ముందస్తు రక్షణ మార్గాలపై విద్యార్థులకు సవివరంగా అవగాహన కల్పించారు. ముఖ్యంగా విద్యార్థి దశలోనే ఆన్‌లైన్ గేమింగ్‌కు బానిస కాకూడదని హితవు పలికారు. అపరిచిత వ్యక్తులు పంపే ఏపీకే ఫైళ్లు, అనుమానాస్పద లింకులు, క్యూఆర్ కోడ్‌లను ఎట్టిపరిస్థితుల్లోనూ క్లిక్ చేయవద్దని స్పష్టం చేశారు. వీటి ద్వారా మొబైల్ ఫోన్లు హ్యాకింగ్‌కు గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అలాగే ఓటీపీ , యూపీఐ పిన్ , బ్యాంక్ ఖాతా వివరాలు, రహస్య పాస్‌వర్డ్‌లను ఎవరితోనూ పంచుకోవద్దని కోరారు. సామాజిక మాధ్యమాల్లో (సోషల్ మీడియా) వ్యక్తిగత సమాచారాన్ని అతిగా పంచుకోవడం సురక్షితం కాదన్నారు. నకిలీ ఉద్యోగాలు, స్కాలర్‌షిప్‌లు, లాటరీలు, పెట్టుబడులు, గేమింగ్ రివార్డుల పేరిట వచ్చే ఆకర్షణీయమైన ప్రకటనల పట్ల విద్యార్థులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఒకవేళ దురదృష్టవశాత్తూ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే, సమయం వృథా చేయకుండా వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయాలని లేదా జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని తెలిపారు. డిజిటల్ సాంకేతికతను ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వినియోగిస్తే సైబర్ నేరాలను సమర్థవంతంగా నివారించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అక్షిత, ఎస్సై కిష్టా రెడ్డి పాల్గొని విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి మాట్లాడుతూ... విద్యార్థులు నిత్యం అప్రమత్తంగా ఉంటూ, డిజిటల్ భద్రతా నియమాలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జేఎన్టీయూహెచ్‌లో జీతాలు జాప్యం

**హైదరాబాద్, ఆగస్టు 5** రాష్ట్రంలో ప్రముఖ విశ్వవిద్యాలయమైన జేఎన్టీయూహెచ్‌లో పరిస్థితి నానాటికి దిగజారుతున్నది. బుధవారం వరకు వర్సిటీలోని రెగ్యులర్ ఉద్యోగులకు జీతాలు అందలేదు. ఈ విషయం వర్సిటీలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ప్రతి నెలా రెగ్యులర్ ఉద్యోగుల జీతాల కోసం రూ. 12 కోట్ల చెల్లింపులు చేయాల్సి ఉన్నది. గత నెల ఒకటో తేదీనే జీతాలు జమ కాగా, ఈసారి ఐదో తేదీ దాటినా జమ కాకపోవడంతో అంతా చర్చించుకోవడం కనిపించింది. ఓయూ, పాలమూరు, శాతవాహన, ఇతర వర్సిటీలకు జీతాలు జమ కాగా, జేఎన్టీయూకు మాత్రం అందకపోవడంతో వర్సిటీ ఉద్యోగులు తలోరకమైన వాదనలు వినిపిస్తున్నారు. రిజిస్ట్రార్ మార్పు విషయంలో వీసీ వర్సెస్ సర్కార్ అన్నట్టుగా పరిస్థితులు మారడంతోనే జీ తాలు రాలేదని వర్సిటీలో ప్రచారం జరుగుతున్నది. జీతాలు అందకపోవడంపై ఉద్యోగులు కొందరు చాన్స్‌లర్, రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లాకు ఈమెయిల్ ద్వారా ఫిర్యాదు చేసినట్టు తెలిసింది. అయితే వర్సిటీలోని ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు జీతాలు అందాయి. కానీ రెగ్యులర్ ఉద్యోగులకు రాలేదు. ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ వారికి ఉన్న విలువ రెశివప్రతాప్ శుక్లాకు ఈమెయిల్ ద్వారా ఫిర్యాదు చేసినట్టు తెలిసింది. అయితే వర్సిటీలోని గ్యులర్ వారిశివప్రతాప్ శుక్లాకు ఈమెయిల్ ద్వారా ఫిర్యాదు చేసినట్టు తెలిసింది. అయితే వర్సిటీలోని శివప్రతాప్ శుక్లాకు ఈమెయిల్ ద్వారా ఫిర్యాదు చేసినట్టు తెలిసింది. అయితే వర్సిటీలోని లేకుండా పోయిందని ఓ ఆచార్యుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై జేఎన్టీయూహెచ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జయలక్ష్మిని 'నమస్తే తెలంగాణ' ఆరా తీయగా, ఇదివరకు యూనివర్సిటీ జీతాలు చెల్లించేదని, ఈ నెల నుంచి ట్రెజరీ ద్వారా జమ చేస్తున్నారని, దీంతోనే ఆలస్యమైందని తెలిపారు. జీతాల విడుదలపై ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పారు. బుధవారం రాత్రి వరకు ఉద్యోగుల ఖాతాల్లో జీతాలు జమయ్యాయి.

# బచ్చన్నపేట నుండి దేశాయి బీడీ కంపెనీ తరలించవద్దు.

**- వెయ్యి పంది బీడీ కార్మికులు రోడ్డులో పడతారు...**
**- రిలే నిరాహార దీక్షలో బీడీ కార్మికులు...**

జనగామ/ బచ్చన్నపేట, ఆగస్టు 5
జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కేంద్రంలోని దేశాయి బీడీ కంపెనీ యాజమాన్యం దుద్దెడకు తరలిస్తున్న కంపెనీ విరమించుకోవాలని...దేశాయి బీడీ కార్మికుల రిలే నిరాహార దీక్ష బుధవారము రెండవ రోజు... దేశాయి బీడీ కంపెనీ ముందు బైఠాయించారు. గత 30 సంవత్సరాల క్రితం ఇందులో ఉపాధి పొందుతున్న కార్మికులు ఉపాధి కోల్పోతున్న సందర్భంగా... రిలే నిరాహార దీక్షని కొనసాగిస్తాం, అవసరం అయితే ఆమరణ నిరాహార దీక్ష చేయడం కూడా సిద్ధమని కార్మికులు తెలిపారు. ఇందులో సుమారు 1000 కుటుంబాలు జీవనోపాధిని




కోల్పోతున్నాయి, దేశాయి బీడీ కంపెనీ తీసివేయడం వల్ల బీడీ కార్మిక కుటుంబాలు రోడ్డుపాలయ్యే పరిస్థితి ఏర్పడనున్నది. యజమాన్యం ఇప్పటికైనా స్పందించి సరైన నిర్ణయం తీసుకోకుంటే ఆమరణ నిరాహార దీక్షచేయడానికి బీడీ కార్మికులం అంత సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి..

## - ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి






**పటాన్‌చెరు ఆగస్టు 05: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి యువతకు, విద్యార్థులకు పిలుపునిచ్చారు. బుధవారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో నషా ముక్తి భారత్ అభియాన్, బ్రాహ్మ కుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం సంయుక్తంగా ఏర్పాటు చేసిన మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమానికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై.. పాఠశాల, కళాశాల విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.యువత దేశ భవిష్యత్తు అని, వారిని మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతి నిధులు, పోలీసులు, సామాజిక సంస్థలు, ప్రజలందరిపై ఉందని అన్నారు. డ్రగ్స్ వినియోగం వల్ల వ్యక్తిగత ఆరోగ్యం మాత్రమే కాకుండా కుటుంబాలు, సమాజం, దేశ భవిష్యత్తు కూడా తీవ్రంగా దెబ్బతింటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మాదకద్రవ్యాల వ్యసనం నేరాలు, హింస, ఆరోగ్య సమస్యలు, ఆర్థిక ఇబ్బందులకు దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డ్రగ్స్ నియంత్రణకు కఠిన చర్యలు చేపడుతున్న నేపథ్యంలో ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. యువత చదువు, క్రీడలు, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాల వైపు దృష్టి సారించి తమ జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని పిలుపునిచ్చారు.ప్రతి గ్రామం, ప్రతి కాలనీ, ప్రతి విద్యాసంస్థ డ్రగ్స్ రహిత ప్రాంతంగా మారాలంటే ప్రజల సహకారం అత్యంత అవసరమని ఎమ్మెల్యే తెలిపారు. సమాజంలో అవగాహన పెంపొందించడం ద్వారా మాదకద్రవ్యాల నిర్మూలన సాధ్యమవుతుందని, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన, సురక్షితమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు విజయ్ కుమార్, బాల్ రెడ్డి, నర్రా బిక్షపతి, అశోక్, హనుమంత్ రెడ్డి, మైత్రి క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, పృథ్వీరాజ్, బ్రహ్మకుమారి సంస్థ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ ను కలిసిన టీబీజేపీ నాయకులు









**న్యూ ఢిల్లీ, హైదరాబాద్,:** ఢిల్లీలోని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అధికారిక నివాసంలో మధ్యాహ్న విందులో రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె. లక్ష్మణ్, మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమకాలీన రాజకీయ అంశాలు, రాష్ట్రంలో పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలు మరియు భవిష్యత్ కార్యాచరణపై పరస్పరం చర్చించారు.

# రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు : జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



**మెదక్, టుడే న్యూస్ ఆగస్టు 5: మెదక్ జిల్లా ప్రతినిధి పి దుర్గేష్ గౌడ్**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎఫ్ఎఫ్ఎస్ (ఎరువుల విక్రయాల డిజిటల్ వ్యవస్థ) యాప్ ద్వారా ఈ నెల 6వ తేదీ నుంచి జిల్లాలో అన్ని సబ్సిడీ ఎరువుల విక్రయాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. ఎరువుల కొనుగోలు, పంపిణీ, నిల్వలు, సబ్సిడీ, విక్రయాల పర్యవేక్షణ వంటి ప్రక్రియలను డిజిటలైజ్ చేసి, రైతులకు నాణ్యమైన ఎరువులను సకాలంలో, పారదర్శకంగా అందించడమే ఈ వ్యవస్థ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.ఇప్పటివరకు రాష్ట్రంలో అమలులో ఉన్న యూరియా బుకింగ్ యాప్ ద్వారా ప్రధానంగా యూరియా విక్రయాలను మాత్రమే నమోదు చేసేవారని, ఇకపై కొత్త ఎఫ్ఎఫ్ఎస్ వ్యవస్థలో యూరియాతో పాటు డీఏపీ, ఎంఓపీ, ఎన్‌పీకే కాంప్లెక్స్ తదితర అన్ని సబ్సిడీ ఎరువుల విక్రయాలను నమోదు చేయనున్నట్లు తెలిపారు.ఎఫ్ఎఫ్ఎస్ యాప్‌తో పారదర్శకతఎరువుల పంపిణీలో పారదర్శకత పెంచడం, రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో అందుబాటులో ఉండేలా చూడటం, నిల్వలు-- విక్రయాలను పర్యవేక్షించడం ఈ వ్యవస్థ ద్వారా సాధ్యమవుతుందని కలెక్టర్ తెలిపారు. ఎరువుల దుర్వినియోగం, అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్‌ను నియంత్రించడంతో పాటు కేంద్ర ప్రభుత్వం అందించే సబ్సిడీ సరైన లబ్ధిదారులకు చేరేలా చర్యలు తీసుకోవచ్చన్నారు.రైతులు ఎరువులు పొందే విధానంరైతులు ముందుగా తమ మొబైల్ నంబర్, అవసరమైన వివరాలతో ఎఫ్ఎఫ్ఎస్ యాప్‌లో నమోదు చేసుకోవాలి. అనంతరం సాగు చేస్తున్న పంట, విస్తీర్ణం, అవసరమైన ఎరువుల వివరాలను నమోదు చేసి సమీపంలోని ఎరువుల డీలర్‌ను ఎంపిక చేసుకోవాలి.తర్వాత యాప్ రైతుకు ప్రత్యేక క్యూఆర్ కోడ్‌ను రూపొందిస్తుంది. రైతు ఎంపిక చేసిన డీలర్ వద్దకు వెళ్లి ఆ క్యూఆర్ కోడ్‌ను చూపించాలి. డీలర్ యాప్ లేదా పీఓఎస్ పరికరం ద్వారా క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసిన అనంతరం రైతు వివరాలు, ఎరువుల వివరాలను ధృవీకరించి ఎరువులు అందజేస్తారు. విక్రయం పూర్తయిన వెంటనే ఆ వివరాలు కేంద్ర ఎఫ్ఎఫ్ఎస్ సర్వర్‌లో నమోదు అవుతాయి.రైతులకు ప్రయోజనాలుఎరువుల కోసం అనవసరంగా వేచి ఉండే పరిస్థితి తగ్గుతుందని, పారదర్శకమైన పంపిణీ వ్యవస్థ ద్వారా సరైన రైతుకు సరైన ఎరువు అందుతుందని కలెక్టర్ తెలిపారు. ఎరువుల లభ్యతపై స్పష్టమైన సమాచారం అందుబాటులో ఉండటంతో పాటు సబ్సిడీ ఎరువుల పంపిణీ మరింత సమర్థవంతంగా జరుగుతుందన్నారు.పాత యాప్ ద్వారా నేడు సాయంత్రం 5 గంటల వరకే విక్రయాల.ప్రస్తుతం అమలులో ఉన్న పాత ఎరువుల విక్రయ యాప్ ద్వారా ఆగస్టు 5వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే ఎరువుల విక్రయాలు జరుగుతాయని కలెక్టర్ తెలిపారు. ఆగస్టు 6వ తేదీ నుంచి ఎఫ్ఎఫ్ఎస్ యాప్ ద్వారానే అన్ని సబ్సిడీ ఎరువుల విక్రయాలు నిర్వహించబడతాయని స్పష్టం చేశారు.రైతులు ఎలాంటి అపోహాలు, ఆందోళనలకు గురికావద్దని, ఎఫ్ఎఫ్ఎస్ విధానానికి సహకరించి ఎరువులు కొనుగోలు చేయాలని కోరారు. నమోదు, క్యూఆర్ కోడ్, ఎరువుల కొనుగోలు విధానం తదితర అంశాలపై సందేహాలు ఉంటే తమ గ్రామానికి సంబంధించిన వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ)ను సంప్రదించాలని సూచించారు.జిల్లాలో 2,846 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వప్రస్తుతం మెదక్ జిల్లాలో రైతుల అవసరాలకు అనుగుణంగా సుమారు 2,846 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అవసరమైన మేరకు మాత్రమే ఎరువులను కొనుగోలు చేసి వినియోగించుకోవాలని బుధవారం విడుదల చేసిన ప్రకటనలో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సూచించారు.

# నర్సారెడ్డి భూపతిరెడ్డిని ఆహ్వానించిన దరువు అంజన్న



**కుత్బుల్లాపూర్,** తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ సౌజన్యంతో తెలంగాణ కలాల గళాల వేదిక ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో నిర్వహిస్తున్న తెలంగాణ కళాకారుల బోనాల జాతర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి ని తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ సభ్యులు దరువు అంజన్న, కమిటీ సభ్యులు ఆహ్వానించారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- ఎగువ మానేరు పరిసర ప్రాంతాల రైతులు ప్రజలకుసమాచారం అందియ్యాలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ఎగువ మా ప్రాజెక్టును పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ మహేష్ బి గితె



**రాజన్న సిరిసిల్ల జిల్లా/గంభీరావుపేట/ఆగస్టు05**
ఎగువ మానేరు ప్రాజెక్ట్ వద్ద నీటి పారుదల,రెవెన్యూ, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.గంభీరావుపేట మండలం నర్మాల వద్ద ఉన్న ఎగువ మానేరు ప్రాజెక్ట్ ను బుధవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్,ఎస్పీ మహేష్ బి గితె,నీటి పారుదల శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు.ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం,ఎగువ నుంచి వరద తదితర అంశాలపై జిల్లా నీటి పారుదల శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు.ఎగువ మానేరు ప్రాజెక్ట్ లోకి ప్రస్తుతం కూడవెల్లి,పాల్వంచ వాగుల నుంచి ఇన్ ఫ్లో లేదని,ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 2 టీఎంసీలు కాగా,ప్రస్తుత నీటి మట్టం1.6 టీఎంసీల నీరు ఉందని నీటి పారుదల శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.ఎగువ మానేరు ప్రాజెక్ట్ లోకి వరద చేరి పూర్తి స్థాయి నీరు నిండే అవకాశం ఉందని,నీటి పారుదల శాఖ,రెవెన్యూ, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.నీటి మట్టాన్ని పరిశీలిస్తూ.ప్రాజెక్ట్ పరిధిలోని గ్రామాల రైతులు,ప్రజలకు ఎప్పట ికప్పుడు సమాచారం చేరవేయాలని ఆదేశించారు.ప్రాజెక్ట్ మత్తడి పారితే పోలీస్,రెవెన్యూ అధికారులు బారికేడ్లు ఏర్పాటు చేసి.రా కపోకలను నియంత్రించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.పరిశీలనలో సిరిసిల్ల ఆర్డీఓ శ్రీధర్ బాబు,జిల్లా నీటి పారుదల శాఖ అధికారి దయాకర్,ప్రశాంత్,తహసీల్దార్ మారుతి,సర్పంచ్.అర్చన తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహావిష్కరణ లో పాల్గొన్న రవికుమార్ యాదవ్



**హైదరాబాద్,** గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం సాయి నగర్ కాలనీలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన గౌడ సంఘం భవనం ప్రారంభోత్సవం, అలాగే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షులు బూర నర్సయ్య గౌడ్ తో కలిసి పాల్గొన్నారు శేరిలింగంపల్లి బీజేపీ నాయకులు రవికుమార్ యాదవ్.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..